తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
23 అక్టోబర్ 2025

పేజీలు : 08

Follow :


## మేడారం మహాజాతర ఏర్పాట్లపై సమీక్ష

- స్పెషల్ ఫోకస్ పెట్టిన అధికారులు

వార్త మెయిన్ 7లో



## కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని పెంపొందించాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పాలకుర్తి, అక్టోబర్ 22 (జనంసాక్షి) కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ నమ్మకాన్ని కలిగించే విధంగా పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి. కొడకండ్ల మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఝాన్సీ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నిత్యం ప్రజలతో మమేకమై వాస్తవాలను వివరించాలని అన్నారు. పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తే వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించే దిశగా సోషల్ మీడియా కార్యకర్తలు సైనికుని వలె పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బ్లాక్ ఆధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి. సోషల్ మీడియా కార్యకర్తలు ఉన్నారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

- నవంబర్ 1 నుండి పత్తి కొనుగోళ్లు
- ఇతర రాష్ట్రాల పత్తి జిల్లాలోకి రాకుండా సరిహద్దులో చెక్ పోస్టులు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 22 (జనంసాక్షి) : జిల్లాలో నవంబర్ 1వ తేదీ నుండి పత్తి కొనుగోలు చేపట్టనున్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం లతో కలిసి సి. సి. ఐ. అధికారులు, జిన్నింగ్ మిల్లుల నిర్వహకులతో పత్తి కొనుగోలు అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధర చెల్లించి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి కనీస మద్దతు ధరతో లబ్ధి పొందాలని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో కనీస మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ 12 శాతం కంటే తక్కువగా ఉండాలని, నాణ్యతలేని / రంగు మారిన / వర్షానికి తడిసిన పత్తిని కొనుగోలు చేయడం జరగదని, రైతులు విక్రయించేందుకు విడి పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఆధార్ ప్రామాణికరణ జరిగిన తరువాతనే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు తమ ఆధార్ కార్డులో వేలిముద్ర, కంటి స్కాన్, మొబైల్ నెంబర్ అనుసంధానం నవీకరణ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ డేటా ప్రకారం ధ్రువీకరణ చేయాలని, పత్తిలో తేమ శాతం, కనీస మద్దతు ధర, నిబంధనలు తెలిసేలా గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి పత్తి జిల్లాలోకి రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సి.సి.ఐ. కేంద్రాలలో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోకి అనుమతించకూడదని తెలిపారు. రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారి, పోలీస్ అధికారులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

## ఏసీబీ అధికారులమంటూ టోకరా!

- వరంగల్ ఆర్టీఏ ఎం వి ఐ జయపాల్ రెడ్డికి ఫోన్ చేసి బెదిరింపులు
- రూ.10లక్షల 20 వేలు అర్పించుకున్న ఎంవీఐ
- ఏసీబీ డీఎస్పీని ఆశ్రయించిన బాధిత ఎంవిఐ
- మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




వార్త మెయిన్ 7లో

# నల్లగుంట ప్రైమరీ స్కూల్‌లో కనీస వసతులు కరువు

- విద్యార్థులకు ఫ్యాన్స్,టాయిలెట్స్ వంటి సౌకర్యాలకు లేక ఇబ్బందులు
- మూడు సార్లు కట్టి కూల్చిన టాయిలెట్స్





ములుగు/వెంకటాపూర్, అక్టోబర్22 (జనం సాక్షి): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతు న్నారు. విద్యార్థులకు ప్రధానం గా ఫ్యాన్స్, బయటకు వెళ్ళడానికి టాయిలెట్స్ లేకపో వడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. టాయిలెట్స్ కట్టి ఉన్న వాటిని సంపూర్ణంగా పూర్తి చేయలేదు.వాటికి డోర్లు లేకపోవడం లోపల కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం అన్నం తిందాం అంటే విద్యార్థులకు ఫ్యాన్ సౌకర్యం లేక చమటలతో అన్నం తినాల్సి వస్తుంది.గ్రామస్థులైన విద్యావేత్త భూక్యా సదర్ సింగ్ బుధవారం ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో ప్రేమగా మాట్లాడి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు ఫ్యాన్స్ సౌకర్యం లేదని,అలాగే కొన్ని చోట్ల బిల్డింగ్స్‌కు క్రాక్స్ ఉన్నావు చిన్న పిల్లలు ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు.నీళ్ల టాబ్స్ పనిచేయడం లేదు. టాయిలెట్స్ కు బయటకు వెళ్ళలేని పరిస్థితి లో ఉందని తెలిపారు...

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం



**శాయంపేట, అక్టోబర్ 22 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, 2000– 2001 పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి స్నేహితుడు కరీం పాషా తండ్రి ఇటీవల కాలం లోఅనారోగ్యంతో మరణించగా మిత్రులందరు కలసిపదివేల ఆర్థిక సాయ ంను అందించారు. వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తమ మిత్రుల కుటుంబాల్లో ఎలాంటి అనివార్య సంఘటనలు జరిగిన తమ వంతు సహాయం అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్ముల భాస్కర్, పెరుగుచందర్ ,రమేష్ , దేవేందర్ మిత్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎఎంసి చైర్మన్ రాజిరెడ్డి జన్మదిన వేడుకలు



**పరకాల, అక్టోబర్ 22 (జనంసాక్షి):** పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయ కులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ ధ్యేయంగా పనిచేసి, వారి అభివృద్ధికి పాటు పాడే రీతిలో కొనసాగి నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ బజ్జన్న , డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, ఎండి రంజాన్, నల్లెల్ల కుమా రస్వామి, బుడిమే రాజయ్య, పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, యూత్ కాంగ్రెస్ మాజీ పరకాల పట్టణ అధ్యక్షులు మచ్చ సుమన్, కాంగ్రెస్ నాయ కులు చందుపట్ల రాఘవరెడ్డి, బొచ్చు రవి, గొట్టే రమేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు లక్కం వసంత, కోడెపాక సాయికృష్ణ, రంగు బాబు, ఎండి రఫీ, ఒంటేరు శివ, సూదమళ్ళ కిషోర్, పోచంపల్లి నాగరాజు, చెరుపెల్లి అరుణ్, బోయిని అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**మహా ముత్తారం అక్టోబర్ 22 (జనంసాక్షి):** కాంగ్రెస్ యువజన నూతన గ్రామకమిటీ ఎన్నిక చేశారు. బుధవారంరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు TPCC ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేర కు, యువజన కాంగ్రెస్, మండల అధ్యక్షుడు జాటోత్, వంశి రాజ్ ఆధ్వర్య ంలో, మండలంలోని సింగారం గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులు గుంటి రాజేందర్ , ఉపాధ్యక్షు లు జనగాం జగన్, ప్రధాన కార్యదర్శి భూషణ వేణి రాజు , కార్యదర్శి కందల రాజ ప్రతాప్, కోశాధికారి నాయుడు రఘు,అధికార ప్రతినిధి నల్ల మొక్కు మోహన్.ప్రచార కమిటీ కన్వీనర్ జనగాం రాము లను ఎన్నుకో వడం జరిగిందని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోద్ వంశీరా జ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని కమిటీకి సూచించారు. ఈ కార్యక్ర మంలో, సింగారం మాజీ సర్పంచ్ భర్త మొక్క నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సమ్మయ్య, పేగడపల్లి ఇదిరమ్మ కమిటీ అధ్యక్షుడు రామగిరి రాజ య్య, నాయకులు భాస్కర్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు, కలవ చర్ల రజాకర్, మారుపాక రాజేంద్రప్రసాద్, కొండ గొర్ల అశోక్, వావిళ్ళ రవీందర్, మొక్క సాయి, జనగాం బన్నీ, మొక్క సమ్మయ్య నల్లమొక్కు దిలీప్ , పిట్టల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరులో మెడికల్ షాప్ పై పోలీసుల దాడి

- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మత్తు టాబ్లెట్స్ విక్రయం
- తొర్రూరులోని వెంకటరమణ మెడికల్ షాప్ యజమాని అరెస్ట్,
- షాప్ సీజ్ చేసి వివరాలు వెల్లడించిన నార్కోటిక్స్, నల్లగొండ పోలీసులు



**తొర్రూరు అక్టోబర్ 22 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్స్ విక్రయిస్తున్న మెడికల్ షాప్ పై యాంటీనార్కోటిక్స్ బ్యూరో, నల్లగొండ పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేశారు ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకోగా,నల్లగొండలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి వివరాలు వెల్లడించారు.నల్లగొండలోని మునుగోడు రోడ్ లో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, నల్లగొండ 1 టౌన్ పోలీసులు సంయుక్తంగా ఆదివారం మధ్యాహ్నం తనిఖీలు చేపట్టగా నల్లగొండకు చెందిన మహమ్మద్ జబీఉల్లా అనే వ్యక్తి వీరిని చూసి మోటర్ సైకిల్ పై పారిపోతుండగా వెంబ డించి పట్టుకున్నారు. అతడినితనిఖీ చేయగా మత్తు కలిగించే స్పాస్మోప్రా క్సీవాన్ ప్రెస్ టాబ్లెట్స్ లభించాయి. అతడిని విచారించగా తొర్రూరులోని వెంకటరమణ మెడికల్ షాప్ నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపాడు. దీంతో తొర్రూరు చేరుకున్న నార్కోటిక్స్ బ్యూరో నల్లగొండ పోలీసులు వెంకటరమణ మెడికల్ షాప్ పై దాడిచేసి మత్తు మందు కలిగించే స్పాస్మో ప్రాక్సీవాన్ ప్రెస్, ట్రామడాల్ టాబ్లెట్స్ ను గుర్తించారు ప్రిస్క్రిప్షన్ లేకుండానే విక్రయిస్తున్నట్లు గుర్తించి యజమాని దారం కృష్ణసాయిని అరెస్టు చేశారు . మెడికల్ షాపులో 1296 స్పాస్మో ప్రాక్సీవాన్ ప్రెస్ టాబ్లెట్స్, 345 ట్రామడాల్ టాబ్లెట్స్ ఒక ఫోన్ స్వాధీనం చేసుకుని షాప్ ను సీజ్ చేశారు. కృష్ణసాయి తన తండ్రి పేరిట షాప్ ను నడుపుతూ అధిక లాభాలు వచ్చేందుకు మత్తు టాబ్లెట్స్ విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని డీఎస్పీ తెలిపారు.

# కొమురం భీమ్ జయంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహా ముత్తారం అక్టోబర్ 22 (జనంసాక్షి):** విగ్రహానికి పూలమాలవేసి ఘనం గా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. బుధవారం కాం గ్రెస్ పార్టీ నాయకులుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వ ర్యంలో మండలంలోని యమన్ పల్లి, చౌరస్తాలో కొమరం భీమ్, జయంతి సందర్భంగా వారివి గ్రహానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్నటువంటి ఆదివాసుల హక్కుల కోసం వారి స్వేచ్ఛ స్వతంత్రాల కోసం ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, దౌర్జన్యంగా ఎదిరించి ఆదివా సుల హక్కుల కోసం కొమరం భీం పోరాటం చేయడం జరిగిందని అన్నారు. నిజాం పాలనలో ఆదివాసులు పశువులను అడవులలో మేపితే వాటిపైన పన్ను విధించడాన్ని ఆదివాసులందరినీ ఒకదానిపై తీసుకువచ్చి వాళ్ళు ఏదైతే ఆసిఫాబాద్ పరిసరాల్లో జోడేగా గుట్టను కేంద్రంగా చేసుకొని నిజాం సైనికుల పైన కెరీల్ల దాడిని చేసి ఆదివాసుల హక్కుల కోసం వారు స్వేచ్ఛ స్వతంత్రం కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భ ంగా స్మరించుకుంటూ, వారి పోరాట స్పూర్తిని ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, PCC నెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, కాలేశ్వర దేవస్థాన ఉత్సవ కమిటీ డైరెక్టర్, బీసుల నరసయ్య, నాయక పోడ్ సేవా సమితి మండల అధ్యక్షులు, రాంనేని వెంకటరాజం, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి రామినేని సురేందర్, నాయక పోడు జిల్లా వర్కింగ్ అధ్యక్షులు, కండెల రామచందర్, నాయక పోడ్ కులస్తులు అరవెండి సురేష్, రాంనేని పెద్ద మల్లయ్య, రామినేని లక్ష్మయ్య, కృష్ణంరాజు, రాకేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ, బొందయ్య, మార్క బాపు, రమణాకర్, నీలం రవి ,తదితరులు పాల్గొన్నారు.

## 17 స్టెప్ ల్యాడర్ పుస్తకం ఒక దిక్సూచి



**నర్సంపేట అక్టోబర్ 22 (జనంసాక్షి):** గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేము లపల్లి సుబ్బారావు. 17 స్టెప్ ల్యాడర్ పుస్తకం మూడవ విడత ఆవిష్కరిం చారు. అనంతరం పుస్తక రచయిత ప్రిన్సిపాల్ నాగో తు రాజేష్ . బుధవారం మాట్లాడుతూ మారుమూల గ్రామం చెన్నారావుపేట మండలం జోజిపేట గ్రామంలో విన్సెంట్ ఆరోగ్యమ్మ దంపతులకు జన్మించిన ఈయన ఇంగ్లీష్ భాష పై మక్కువతో విద్యా భ్యాసం అనంతరం ఇంగ్లీష్ భాషా బోధకుడిగా తన ప్రస్తానాన్ని మొదలుపెట్టిన అనతి కాలంలోనే విద్యాసంస్థకు ప్రిన్సిపాల్ గా మారి తన కృషి అందరికీ తెలిసేలా చేశాడు. ఎన్ని విజయాలు సాధించిన విద్యార్థులకు ఏదో ఒకటి చేయాలని ఆయన తపనే రచయితగా మార్చింది. విద్యార్థుల కోసం మరియు అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా అందరికీ అర్థమయ్యే విధంగా ఇంగ్లీష్ గ్రామర్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకం 17 స్టెప్ ల్యాడర్ ను రూపొందించి ఎంతోమంది విద్యార్థుల విజయంలో భాగమయ్యారని ఈ సందర్భంగా రాజేష్ . అభినందించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్లు కే. ప్రవీణ్ .మరియు రాహుల్ . పాల్గొని ఇలాంటి అరుదైన ఘనత సాధించినందుకు ఎంతగానో అభినందించారు. మరియు ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిరథ మహారధులు భవిష్యత్తులో మీరు విద్యార్థులకు ఉపయోగపడేలా ఇలాంటి మరిన్ని పుస్తకాలు రూపొందించాలని కోరుకుంటూ వారి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా స్థాయి గోసేవ పరీక్షలో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో మస్కాపూర్ విద్యార్థులు

**ఖానాపూర్ రూరల్ 22 అక్టోబర్ (జనంసాక్షి):** మస్కాపూర్ ఉన్నత పాఠ శాల విద్యార్థులు తెలంగాణ గోసేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్తాయి పరీక్షలో మొదటి,రెండవ,నాల్గవ,ఐదవ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మొదటి స్థానం పొందిన విద్యార్థి బలగం నవ్య,రెండవ స్థానం పొందిన అభినయ్, నాల్గవ స్థానం పొందిన గడ్డి సంజన,ఐదవ స్థానం పొందిన దీప్తిలను పాఠశాలలో ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ నెల 26న హైద రాబాద్ లోని కేశవ నిలయంలో జరిగే రాష్ట్రస్థాయి పరీక్షలో మొదటి స్థా నం పొందే వారికి రాష్ట్ర గవర్నర్ అవార్డ్ తో పాటు లక్ష రూపాయల నగ దు బహుమతి అందిస్తారని,అందులో కూడా విజయం సాధించాలని ఆకా క్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, తొంటి శంకర్,కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్, రాపర్తి కిషన్ ప్రసాద్, పడాల దీప్తి, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# నెమళ్ళ గుట్ట మాయం చేసిన కబ్జాకోరులు

**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం కన్నాల శివారులోని నెమళ్ళ గుట్టను కబ్జా కోరులు మాయం చేశారని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు ఆరోపించారు. బుధవారం వారు కన్నాల గ్రామపంచాయతీలోని నెమళ్ళ గుట్టను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కబ్జాకు గురైన కన్నాల శివారులోని సర్వే నెంబర్ 60లో 55 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమిని ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు సైతం భూ కబ్జాదారులకు వత్తాసు పలికి కోట్లాది రూపాయల విలువైన భూములను అప్పనంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. కన్నాల గ్రామపంచాయతీలోని నెమళ్ళ గుట్టని కొంతమంది రియల్ ఎస్టేట్, రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు మాయం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్లాట్లు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 30 ఏళ్ల క్రితం నెమళ్ళ గుట్ట ఉండేదని, ఇక్కడ నెమళ్ళు సంచరిస్తుంటే ఆ గుట్ట ప్రాంతాన్ని నెమళ్ళ గుట్ట అనే వారని వివరించారు. కరోనా లాక్ డౌన్ వినియోగించుకొని కొంతమంది భూ కబ్జా మాఫియా వ్యక్తులు గుట్టను నామరూపాలుగా లేకుండా చేసి, ఆమట్టిని అక్కడ ఉన్న చెరువులో నింపి చెరువు ఆనవాలు లేకుండా చేసి ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులే భూ కబ్జాకు నాంది పలికారని ఆరోపించారు. ఈ ప్రాంతం బఫర్ జోన్ కిందకు వచ్చినా యదేచ్ఛగా తిరుమల హిల్స్ పేరుతో ప్లాట్లు చేసి విక్రయించడం గమనార్హం అన్నారు. తిరుమల హిల్స్ తో పాటు ఇంకో రెండు పేర్లతో రియల్ ఎస్టేట్



వ్యాపారం కొనసాగిస్తున్నారని, ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవ తీసుకుని నెమళ్ళ గుట్ట తొలగించుటకు సహకరించిన నాయకులపై, ప్లాట్లు విక్రయిస్తున్న తిరుమల హిల్స్ రియల్ ఎస్టేట్ యాజమాన్యంపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కన్నాల శివారులోని సర్వే నంబర్ 60లో 55 ఎకరాల 18 గుంటలు ప్రభుత్వ భూమిని భూమిలేని పేదలకు ఇందిరమ్మ గృహలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఠాకూర్ మణి రామ్ సింగ్, ఎండీ చాంద్ పాషా, అంబాల మహేందర్, గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ వద్ద బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**భూపాలపల్లి, అక్టోబర్ 22 (జనంసాక్షి):** ఇందిరా పార్క్ వద్ద తల పెట్టనున్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ 42% రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలు పుమేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కోఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ మాట్లాడు తూ.. అక్టోబర్ 24 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన బీసీలకు 42% రిజర్వేషన్ ని తొమ్మి దో షెడ్యూల్లో చేర్చాలని మహా ధర్నా చేయడం జరుగుతుంది. విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో 42% బీసీ రిజర్వేషన్లు తక్ష ణమే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలి. రాష్ట్ర ప్రభుత్వం దీనికై కేం ద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలి అన్నారు . ఈ కార్యక్రమంలో బొజ్జ పల్లి మహర్షి, రేణుకుంట్ల మహేష్, మంత్రి రాకేష్, పాల్గొన్నారు.

## రేవా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం



**మహబూబాబాద్ , అక్టోబర్ 22 (జనంసాక్షి):** 2024 మార్చి నుంచి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల ఉపాధ్యాయుల బకాయిలు విడుదల చేయాలని రేవా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిరసన తెలిపి అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి జి కిషన్ మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావాల్సిన జిపిఎఫ్ ,లీవ్ ఎన్కాష్మెంటు , కమిటేషన్ , గ్రాట్యూటీ అందలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తరువాత వెంటనే రావలసిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని అన్నారు . ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సోమ గోవర్ధన్, ఉపాధ్యక్షులు యోగేశ్వరరావు, కోశాధికారి చంద్ర మౌళి, కార్యదర్శి సుంకర వెంకటేశ్వర్లు, పద్మ, వెంకన్న, లక్ష్మి, రవీం దర్, మురళీధర స్వామి, నిరంజన్ రెడ్డి,రమేష్ బాబు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 367వ సారి అడిచర్ల రాంచందర్ జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యుడు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల కోరకు గుస్సాడి నృత్య ప్రదర్శన



**దస్తురాబాద్, అక్టోబర్ 22 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని రేవోజి పేట్ ప్రాతమిక పాఠశా లలో ఐదవ తరగతి చదువతున్న విద్యార్థులకు బుధవారం పరిసరాల విజ్ఞానం పాఠ్యాంశం యందు ఉన్నటువంటి గుస్సాడీ నృత్యాన్ని వివరించడానికి గుస్సాడీ నృత్య కారులను తీసుకు వచ్చి వాళ్లచే ప్రదర్శన చేపించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె మహేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఐదవ తరగతి పరిసరాల విజ్ఞానం పాఠ్యాంశం యందు ఉన్నటువంటి గుస్సాడీ నృత్యాన్ని పాఠ్యాంశం ఆధారంగా విద్యార్థులకు ఇలా గుస్సాడి నృత్య ప్రదర్శన చేసి చూపించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విదంగా చేయడం వల్ల విద్యార్థుల ఆలోచన శైలి మెరుగు పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వెంకట్, నారాయణ,శోభన్ మంజుల,మల్లేష్,వీలు,మనోజ్ఞ గంగాజల, హసీనా పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ పై అవగాహనా



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కోణంపేట గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన రైతులకు కపాస్ కిసాన్ ఆప్ పై రైతులకు అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కిసాన్ కపాస్ అప్ గూగుల్ ప్లే స్టోర్లో ఉందని అన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా తమ యొక్క మొబైల్ లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి కపాస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఫోన్ నెంబర్ ఎంట్రీ చేసి వచ్చిన ఓటీపీ తో లాగిన్ అవ్వడం వల్ల రిజిస్టర్డ్ ఫార్మర్ డీటెయిల్స్, స్లాట్ బుకింగ్ కనిపిస్తుందన్నారు. స్లాట్ బుకింగ్ అనే రెండవ ఆప్షన్ ను క్లిక్ చేసి రైతు స్లాట్ బుక్ చేసుకోవచ్చని వివరించారు. ఈ స్లాట్ బుకింగ్ లో మార్కెట్ పేరు, మిల్లు పేరు, స్లాట్ బుకింగ్ తేదీ, సమయం రైతు ఎన్ని క్వింటాల పత్తి తీసుకోని వెళ్తాడో అన్నీ క్వింటాళ్ళు నమోదు చేసి స్లాట్ బుకింగ్ కన్ఫర్మ్ (ఒకే) చెయ్యాలన్నారు. అప్పుడు స్లాట్ బుక్ అయ్యినట్టు మెసేజ్ వస్తుందన్నారు. ఒకవేళ స్లాట్ బుకింగ్ తేదీ నాడు వెళ్లకపోతే 24 గంటల ముందు స్లాట్ క్యాన్సల్(రద్దు) చేసుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

### ఎంఏఓ సృజన

**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి):** నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అని మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన అన్నారు. బుధవారం ఆమె బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కోణంపేట గ్రామంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు పంపిణీ చేసిన కేఎన్ఎమ్ 12510 వరి విత్తన రకం పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటలో ఎటువంటి తెగుళ్లు గాని, చీడపీడల ఉధృతి గాని లేకుండా పైరు చాలా బాగా ఉండడాన్ని గమనించారు. రైతులు మంచి విత్తనాలు సాగు చేసుకోవాలని, నాణ్యమైన విత్తనం వల్ల రైతులకు కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాంచందర్, రైతులు కంకణాల ప్రతాప్ రెడ్డి, కొండగొర్ల చంద్రయ్య పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

- నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్

**చెన్నారావుపేట, అక్టోబర్ 22 (జనంసాక్షి):** మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, జిల్లా కార్యదర్శి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి తో కలిసి పరామర్శించారు. బుధవారం మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు తల్లి మేడి లక్ష్మి మరణించారు. ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, మండల నాయకులు బొంత శ్రీను, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల రవి, నాయకులు ఉప్పరి వీరస్వామి, భూక్య బాలు, పాల్గొన్నారు.



## అంబేద్కర్ నేషనల్ అవార్డు కు ఎంపికైన రాజేందర్

### స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ వెల్లడి



**గణపురం, అక్టోబర్ 22(జనం సాక్షి):** మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ అంబేద్కర్ నేషనల్ అవార్డులి కు ఎంపికైనట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. మండల అంబేద్కర్ యువజన సంఘం లో మండల అధ్యక్షులుగా శనిగరపు రాజేందర్ గత 10 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు సిద్ధాంతాలు ఆశయాలను కొనసాగిస్తూ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా మృతుల కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అవమానాలను మహిళలపై జరిగే హత్యలు, అత్యాచారాలపై ఖండిస్తూ వారికి అండగా నిలబడ్డారని వారి సేవలను గుర్తించి ఈ అవార్డు అందించడం జరిగిందని డాక్టర్ రమేష్ తెలిపారు అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన శనిగరపు రాజేందర్ కు నవంబర్ 5న సిటీ కల్చరల్ సెంటర్ ఆడిటోరియం ఆర్టీసీ క్రాస్ రోడ్ ముషీరాబాద్ హైదరాబాదు లో ఈ అవార్డు అందించడం జరుగుతుందని డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. అంబేద్కర్ నేషనల్ అవార్డును ఎంపిక చేసిన వారికి సహకరించిన వారికి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# దరఖాస్తుల ఆహ్వానం



**నల్లబెల్లి, అక్టోబర్ 22 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, వాచ్ ఉమెన్ పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి అనురాధ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెడ్ కుక్కు పోస్టుకు గాను పదవ తరగతి పాసై 18 నుండి 45 సంవత్సరమల లోపు వయసు కలిగి ఉండి స్థానిక మండల వాస్తవ్యులై ఉండాలన్నారు. అలాగే అసిస్టెంట్ కుక్ కు ఏడవ తరగతి పాసై 18 నుండి 45 సంవత్సరముల లోపు వయసు కలిగి ఉండి స్థానిక మండల వాస్తవిలై ఉండాలన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే మహిళలకు సామూహిక వంటల్లో అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. వాచ్ ఉమెన్ పోస్ట్ కు గాను పదవ తరగతి పాసై 18 నుండి 45 సంవత్సరముల లోపు వయసు కలిగి ఉండి స్థానిక మండల వాస్తవులై ఉండాలన్నారు. అలాగే అనుభవం సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ పోస్టుల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 25 సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీతకు అందజేయాలని తెలిపారు.

## పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కృషి చేయాలి



**నెరడిగొండ అక్టోబర్22( జనంసాక్షి)** :బంగారు భవిష్యత్తు కోసం తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలకు ప్రతిరోజూ పంపాలని కళాశాల అధ్యాపకులు అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంల ని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం,ప్రతిరోజు కళాశాలకు రాని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను కలవడం కోసం వడూర్ గ్రామంకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు.ప్రతిరోజు తమ పిల్లలను కళాశాలకు పంపి హాజరు శాతం పెరిగేల చూడాలని కోరారు.వారి పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా తెలియజేశారు.అలాగే జడ్పీఎస్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల సమాచారం సేకరించి, విద్యార్థులతో మాట్లాడి వచ్చే సంవత్సరం ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగోరావు అనిల్ కుమార్ పోతారెడ్డి జనార్ధన్ ప్రవీణ్ సురేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి కుటుంబానికి పరామర్శ



**నేరడిగొండ అక్టోబర్22 (జనం సాక్షి):** మండల కేంద్రానికి చెందిన ప్రజా కవి గంగారాం కుర్మె మంగళవారం రోజున చనిపోయారనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకులు సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బుధవారం వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుర్మె కవిత్వం సాహిత్యంలో చెరగని ముద్ర వేశారని,ఆయన మరణం సాహితీ లోకానికి తీరని లోటని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి సహకారంతో విద్యుత్ స్థంబాల ఏర్పాటు

### గ్రామాల అభివృద్ధేకాంగ్రెస్ లక్ష్యం

### కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, అక్టోబర్ 22(జనం సాక్షి):** గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామంలోని తేజావత్ తండా నుండి లచ్చి నాయక్ తండ వరకు ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో బుధవారం నూతన విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయడం జరిగింది. తండాలకు విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి విద్యుత్ స్థంబాల ఏర్పాటుకు కృషి చేసిన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ కు తండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామంలో త్వరలోనే సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, బాధవత్ పెద్ద వీరు, బాధవత్ వీరు, ముత్యం భద్రయ్య, బాధవత్ బాలు నాయక్, బాధవత్ చందర్, తేజవత్ శివ, మల్లు, బాలు, కిషోర్, జేత్రాం, ఖయాజ్, అశోక్, స్వామి, కరెడ్ల శివ, లావుడ్య రమేష్, ప్రసాద్, వీరు, లచ్చిరాం, రాకేష్, రాజు, విద్యుత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చౌర్యం పై తూతూ మంత్రంగా చర్యలు?

### వ్యవసాయ బోర్ ను కమర్షియల్ గా వాడుకుంటున్న అక్రమార్కుని పై జాలి!



**మల్హర్,అక్టోబర్ 22(జనంసాక్షి)**మండల కేంద్రమైన తాడిచర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు యజమాని గత ఏడాదికి పైగా వ్యవసాయ బోర్ నుంచి విద్యుత్తు ను కమర్షియల్ అవసరాలకు వాడుకుంటునట్లు ఆరోపణలు రావడం తో స్థానిక విద్యుత్ అధికారులు వచ్చి కేవలం విద్యుత్ వైర్లు కట్ చేసి తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం వెనుక మతలబు ఏంటో అని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. మామూలు ప్రజలు డొమెస్టిక్ పర్పస్ లో వాడుకుంటే విద్యుత్ నియంత్రణ అధికారులు లక్షల్లో జరిమానా విధించి కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తారు. కానీ ఇక్కడ ఓ పెట్రోల్ బంకు యజమాని ఏడాది కి పైగా అక్రమంగా అగ్రికల్చర్ అవసరాలకు వినియోగించే బోరు మోటార్ ను వాడుతు ప్రత్యేకంగా నిటి కొలాయి నిర్మాణంలోకి నీటిని లిఫ్ట్ చేసి ఏం యెరగనట్టు సింగిల్ ఫేస్ మోటార్ ద్వార కమర్షియల్ కు వాడుకొంటున్న యజమాని పై మండల విద్యుత్ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టడం వెనుక దాగి ఉన్న మతలబు ఎంటన్నది అంతుచిక్కని రహస్యంగా ఉంది. ఈ విషయం పై అధికారులను అడిగితే జరిమానా తాము వేయలేమని అది విజిలెన్స్ అధికారుల పరిధి అని దాటవేయడం కొసమెరుపు. అసలు సంవత్సరాల తరబడి అక్రమంగా విద్యుత్ చౌర్యం చేస్తున్న ఇటు విద్యుత్ విజిలెన్స్ అధికారులు సైతం నిద్రావస్థలో మూలగడం, మామూలు ప్రజలపై మాత్రం పెద్ద పెనాల్టీలు వేస్తు ఇబ్బందులకు గురి చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో సామాన్య ప్రజలకు అంతు చిక్కని రహస్యంగా మారింది. ఏదేమైనా ఈ వ్యవహారం పై విజిలెన్స్ అధికారులు స్పందిస్తేనే అక్రమ విద్యుత్ చౌర్యం అసలు కథ తేలనుంది.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**పాలకుర్తి, అక్టోబర్ 22(జనంసాక్షి)** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని పాలకుర్తి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల బాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దతండా (బీ), బీక్యా నాయక్ పెద్దతండా, పెద్దతండా (కే) గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజుల హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు తాము పండించిన పంటను మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. రైతుల పండించిన పంటకు కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ ఆధ్యక్షుడు రాపాక సత్యనా రాయణ, మండల ఆధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు. వీరమనేని యాకాంతారావు. గడ్డం యాకసోమయ్య. బండిపల్లి సలీం. తదితరులు ఉన్నారు.



## ఏఎమ్మార్ ఆధ్వర్యంలో చెరువు కట్ట పనులు

### వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి రైతుల కృతజ్ఞతలు



**మల్హర్,అక్టోబర్ 22(జనంసాక్షి)**మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన పలువురు రైతుల అభ్యర్థన మేరకు స్థానిక ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో తాడిచెర్లలోని ఊర చెరువు కట్టపై రోడ్డు పనులను ప్రారంభించారు. గత కొద్ది రోజుల క్రితం తాడిచర్ల గ్రామానికి చెందిన పలువురు చెరువు మరమ్మత్తు పనులు చేపట్టాలని తాడిచర్లలో బొగ్గు నిక్షేపాలు నిక్షేపాలు వెలికితీస్తున్న ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. వెంటనే స్పందించి ఊర చెరువు కట్ట పనులు చెపట్టాలి అని ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గత రెండు రోజుల నుంచి చెరువు కట్ట మరమ్మత్తు పనులు వేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే చెరువు కట్ట పై ఉన్న తుమ్మ చెట్లను తొలగించారు. కట్టపై రోడ్డు వెడల్పుతో పాటు రోడ్డు పనులు ప్రారంభించారు. రోడ్డు పనులు వేగంగా చేపట్టడం పట్ల గ్రామస్తులు, రైతులు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి కి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్,సూపర్వైజర్లు బొబ్బిలి నరేష్, నరేశ్ ,నవీన్ తదితరులున్నారు.

# తుడుందెబ్బఆధ్వర్యంలో ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

**నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని కొమరం భీం విగ్రహాలకు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా కొమురం భీం 124 వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య మాట్లాడుతూ మామడ మండలంలోని పోతారం గ్రామంలో ఆదివాసి ఆరైద్య దేవుడు భీమన్న ఆలయాలపై గిరిజన నేతరుల పెత్తనాన్ని సహించేది లేదని, వెంటనే వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు, నిర్మల్ జిల్లా కేంద్రంలో మ్యూజియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వలస లంబాడలను తొలగించాలని లేదంటే నిర్మల్లో మరో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కొమరం భీం స్ఫూర్తితో రాబోయే కాలంలో జరిగే ప్రతి ఒక ఉద్యమాన్ని యువత కొనసాగించాలని. పిలుపునిచ్చారు. ల ఆదివాసి 9 తెగలు ఒక తాటి పై కొచ్చి ఉద్యమం చేస్తుందంటే దానికి మూలం గోండు బెబ్బులి కొమరం భీమ్ అని గుర్తు చేశారు. ఆదివాసులకి పదవులు రావడానికి కొమరం భీమ్ అని గుర్తు చేశారు. ఐదవ షెడ్యూల్ ఆరో షెడ్యూల్ 1/59,1/70 చట్టాలు పెస చట్టం ఆదివాసి రిజర్వేషన్లు ఆదివాసి హక్కులు అటవీ హక్కు చట్టాలు ఉన్నాయంటే దానికి మూలం స్వర్గస్తులైన కొమరం భీం దాదా అని అన్నారు. అదేవిధంగా మైదాన ప్రాంతంలో ఉన్న ఆదివాసులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు,. ఏజెన్సీలో ఆదివాసి హక్కులకై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు షాకీ లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోవర్ధన్,రాజ్



గోండు సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు నైతం భీమ్రావు, జేఏసీ కన్వీనర్ మంద మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకురి శ్రీనివాస్, బోర్ర భీమేష్ , అత్రం రాజు, రామకృష్ణ, శ్రీనివాస్, ఉయిక భీం రావ్. పేనుక వెంకటేష్. ధృవనాగ రావు. ఈశ్వర్, అత్రం అర్జున్ ,లింగాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వర్కర్ల కు టైం స్కేల్ అమలు చేయాలి

- **జీవో నెంబర్ 64ను రద్దు చేయాలి**
- **గిరిజన హాస్టల్ వర్కర్ల సమ్మె 42 వ రోజు కొమురం భీమ్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన**

**ఏటూరునాగారం,అక్టోబర్ 22(జనంసాక్షి):** గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ వర్కర్ల సమ్మె 42 వ రోజు కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 42 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్య వైఖరినీ నిరసిస్తూ కొమురం భీమ్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ గత 42 రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని గతంలో వస్తున్న వేతనాలను తగ్గిస్తూ జీవో 64 ను తీసుకురావడం కార్మికులకు శాపంగా మారిందని ఆ జీవోను రద్దు చేసి పాత పద్ధతి లో జీతాల చెల్లింపు చేయాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్య పరిష్కరించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా లేకుండా చూడాలని కోరారు. ఇప్పటికీ గిరిజన సంక్షేమ శాఖలో గత 40 ఏళ్లుగా పనిచేస్తున్న వర్కర్లకు టైమ్ స్కేల్ అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సీనియార్టీని బట్టి ప్రభుత్వ



ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వారి సమస్య పరిష్కారం చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండీ దావుద్, ఎం నాగలక్ష్మి, జయలక్ష్మి, విజయ లక్ష్మి, సతీష్, రాజు, బాలు, రాజమ్మ, రామక్క సత్యవతి, కవిత, జంపయ్య, సత్యం, శివ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# జల్ జమీన్ జంగల్ ఉద్యమ నేత కొమురం భీమ్

- **గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్**

**మహబూబాబాద్ , అక్టోబర్ 22 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్టిసిబస్ స్టాండ్ వద్ద కొమరం భీం జయంతి సందర్భంగా గుగులోత్ కిషన్ నాయక్ హాజరై కొమురం భీం విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ కొమరం భీం తెలంగాణలోని గోండుల ఆదివాసీ సమాజానికి చెందిన వీరుడనీ, ఆయన బ్రిటిష్ పాలనతో పాటు హైదరాబాదు నిజాం రాజ్యంలో ఆదివాసి గిరిజనులకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారనీ, ఆదివాసుల భూములను ఆక్రమించే జమీందారులు, అరణ్యాధికారుల దౌర్జన్యాలకు వ్యతిరేకం గా ఆయుధపూర్వక పోరాటం చేశారన్నారు. ఆయన నాయకత్వంలో గిరిజన తెగలు ఐక్యమై స్వాభిమాన యుద్ధం సాగించాయి. కొమరం భీం పోరాటం కేవలం భూహక్కులకే పరిమితం కాకుండా, స్వాతంత్ర్యం, సమానత్వం, స్వయంప్రతిపత్తి కోసం సాగింది. ఆయన త్యాగం తెలంగాణ ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించిందన్నారు. కొమరం భీం స్ఫూర్తితో నేటి తరాలు కూడా ఆదివాసుల హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఆపరేషన్ కగార్ పేరుతో మోదీ ప్రభుత్వం అంబానీ,అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు స్థానిక అడవి సంపదను అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు. ఆదివాసుల భూములు, అరణ్యాలు, సహజ వనరులు దోపిడీకి గురవుతున్నాయని, దీనికి వ్యతిరేకంగా కొమరం భీం స్ఫూర్తితో ప్రజలు ఐక్యంగా పోరాడాలి . ఆదివాసులపై జరుగుతున్న దాడులు, అరాచక చర్యలను అడ్డుకోవడం ప్రతి ప్రజాస్వామ్యవాదుడి బాధ్యతగా పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో దుడ్డేల రామ్మూర్తి కె వి పి ఎస్ జిల్లా కార్యదర్శి, సంపంగి రామచంద్రం వడ్డెర



సంఘం రాష్ట్ర కార్యదర్శి, వాసం ఆనంద్ న్యాయవాది,తిప్పర్తి శ్రీధర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, అలువల శ్రీనివాస్ కుమ్మరి సంఘం జిల్లా కార్యదర్శి, మధు ఎస్ ఎఫ్ ఐ నాయకులు, వల్లేపు రామకృష్ణ వడ్డెర సంఘం జిల్లా కార్యదర్శి, వివిధ ప్రజా సంఘాల నాయకులు తిపిరి యాకయ్య, మందుల యుగంధర్, మచ్చ వెంకన్న, రాంబాబు, నగేష్, వెంకటేష్ మరియు దళిత, గిరిజన ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 27న రక్తదాన శిబిరం

## చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి

**చెన్నారావుపేట, అక్టోబర్ 22 (జనంసాక్షి):** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి బుధవారం తెలిపారు. నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాలలోని యువత,అన్ని వర్గాల ప్రజలు, రక్తదానం చేయాలనుకున్న పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- **బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్**



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** వరంగల్ నగరంలోని దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేయ బడిన జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర ఉపాధ్య క్షుడు గాండ్ల దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి రావు పూలే భారత సమాజంలో సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, ఇలా సాధికారత కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరైంది కాదన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన పై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఆర్థిక సహాయం అందిందించిన కృష్ణవేణి పాఠశాల యాజమాన్యం



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 22 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో పనిచేస్తున్న ఎస్తర్ అనే మహిళా టీచర్ కు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం కలిసి ఆ మహిళా టీచర్ కు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే ఎస్తర్ అనే మహిళ యొక్క భర్త ఇటీవల అనారోగ్యం పాలై క్యాన్సర్ కి గురి అవడంతో అతని వైద్య ఖర్చులు అధికంగా ఉండడంతో అందుకు గాను పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం కలిసి ఆర్థిక సహాయం గా యాభై వేల రూపాయల చెక్కును సదరు మహిళా టీచర్ కు అందచేసి తమ మానవత్వం చాటారు.

# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన

## కండ్లకోలు బాలరాజు



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, బీసీ సెల్ చిల్పూర్ మండల అధ్యక్షుడు కండ్లకోలు బాలరాజు ముదిరాజ్ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేస్తూ పంచాయతీరాజ్ చట్ట సవరణ ఫైల్ పై సీఎం సంతకం చేయడం జరిగిందన్నారు. మంత్రివర్గ ఆమోదం తర్వాత ఈ ఫైల్ గవర్నర్ వద్దకు వెళ్లనుంద ని గవర్నర్ సంతకం తర్వాత ఆర్డినెన్స్ జారీ చేస్తారని అన్నారు. ప్రభు త్వం తీసుకున్న ఈ నిర్ణయంతో స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చు అన్నారు.

# పుస్తకాలను విరాళంగా ఇచ్చిన

### పిన్నింటి అశోకరావు



**ఆత్మకూరు, అక్టోబర్ 22 (జనంసాక్షి):** ఒక పుస్తకం ఎంతో మంది విద్యార్థులలో జ్ఞానాన్ని నింపుతుందని మన అవసరం తీరాక ఇతరులకు ఉపయోగపడేలా పుస్తకాలను గ్రంథాలయాలకు విరాళంగా అభినందనీయమని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. బుధవారం హనుమకొండ కు చెందిన పిన్నింటి అశోకరావు సుమారు 30 వేల రూపాయల విలువైన వైద్యశాస్త్ర పుస్తకాలను కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సంధ్య సమక్షంలో మెడికల్ కాలేజీ లైబ్రరీకి అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ రావు మాట్లాడుతూ తమ కుమారుడు డాక్టర్ రాకేష్ హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్ నిపుణులుగా వైద్య సేవలు అందిస్తున్నారని అతను విద్యార్థిగా ఉన్నప్పుడు ఉపయోగించిన పుస్తకాలను ఆయన సలహా మేరకు మెడికల్ కళాశాలకు అందించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమరం భీం జయంతి వేడుకలు

### ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న



**గూడూరు,అక్టోబర్22(జనంసాక్షి):** కొమురం భీం పోరాటం ఆదివాసీ హక్కుల కోసం సాగిందని,అయన చూపిన మార్గం నేటికీ ప్రేరణగా నిలుస్తుందని ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న అన్నారు.బుధవారం గూడూరు మండలంలోని బేతంచెర్ల జిపిఎస్ పాఠశాల లో కొమురం భీం 124వ,ఎస్ ఆర్ శంకరన్ 91వ,జయంతి వేడుకల సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈసందర్భంగా ముయ్యబోయిన వెంకన్న మాట్లాడుతూ కొమురం భీం పోరాటం ఆదివాసీ హక్కుల కోసం సాగిం దని,అయన చూపిన మార్గం నేటికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. కొమురం భీం 1991అక్టోబర్ 22న, సంకెనపల్లి గ్రామంలో జన్మించినాడని,ఎస్ఆర్ శంక రన్ 1934,అక్టోబర్ 22న, తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు గ్రామంలో జన్మించారని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మచ్చర్ల కాంప్లెక్స్ సిఆర్పీ జితేందర్,రేగ సాంబయ్య,సుంచ లక్ష్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతకు విద్యపై అవగాహన సదస్సు

**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 22 (జనంసాక్షి):-** వెంకటాపురం మండల కేంద్రంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో యువత విద్యను ఎలా మెరుగుపరుచుకోవాలో కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు కళాశాల లెక్చరర్ రామకృష్ణ పాల్గొన్నారు. విద్య పై కళాశాల లెక్చరర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమం తప్పకుండా కాలేజీకి రావాలని అన్నారు.చదువు పట్ల శ్రద్ధ కలిగి మంచిగా చదువుకోవాలని తెలియ చేశారు. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవితం లో ఒక లక్ష్యం ఉండాలని, అది సాధించే వరకు పట్టుదల తో ఉండాలని తెలిపారు. యువత మొబైల్ ఫోన్ లకు దూరం గా ఉండాలని అన్నారు.మంచిగా చదువుకుని అందరూ మంచి స్థాయి లో ఉండాలని తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల లెక్చరర్స్ ,కాఫెడ్ సంస్థ కోఆర్డినేటర్ జి హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ యానిమేటర్స్ భాస్కర్ ఇందిరా ఉష పద్మ పాల్గొన్నారు.




# ఘనంగా కొమరం భీం జయంతి వేడుకలు

### ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 22 (జనంసాక్షి):** వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీం జయంతి పురస్కరించుకొనిఆదివాసీ మహిళా నాయకురాళ్లు జెజ్జరి నారాయణమ్మ,ఇర్ప లక్ష్మి, పూజ కార్యక్రమం ప్రారంబించారు.ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీం దాద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగాకొమరం భీం 125 వ జయంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం ఆదివాసీ ఉపాధ్యాయ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పశువుల సూర్యనారాయణ, సిద్దబోయిన భుజంగరావు కొమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేనా రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహ మూర్తి, ఏఎన్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, తెలంగాణ భూమి పుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రం, గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్సిక సతీష్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం నిజాం సర్కారుపై పోరాడిన ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీం అని కొనియాడారు. కొమురం భీం స్ఫూర్తితో ఆదివాసీ హక్కులను సాధించడానికి ప్రతి ఆదివాసీ పౌరుడు నడుం భిగించాలన్నారు.అలాగే అక్రమ మార్గంలో ఎస్టి హెూదాలో చేరిన లంబాడీలు తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లంబాడీలను ఎస్టి హెూదా నుండి తొలగించడంలో భాగంగా, నవంబర్ 3 న ఆదివాసీ జఏసి ఆధ్వర్యంలో ఏటూరునాగరం ఐటిడిఏ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీ యువత ,యువకులు మహిళలు, ఆదివాసి సమాజం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇచ్చారు.కొమరం భీం 125వ జయంతి కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా నాయకులు కుచ్చింటి చిరంజీవి, గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, ఆదివాసీ నవనిర్మాణ సేనా జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, మండల నాయకులు ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 25న పత్తి రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్

**చిట్యాల, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** ఈనెల 25న జనగాం జిల్లాలో నిర్వహించే పత్తి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జయశంకర్ జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి దిగుమతుపై ఉన్న11% సుంకాన్ని కొనసాగించాలి, సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి.పత్తి కొనుగోలు బాధ్యతనుండి తప్పించుకోవడానికే ధరల వ్యత్యాస పథకం. పత్తి క్వింటాలుకు రూ.10,075 ధరను నిర్ణయించాలి.పత్తి క్వింటాల్కు రూ. 475. బోనస్ చెల్లించాలి. రాష్ట్రంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడానికి పత్తి రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కోరుతున్నాను.భారతదేశంలో 272 లక్షల ఎకరాల లో పత్తి సాగవుతున్నది. మన తెలంగాణ రాష్ట్రంలో 45,94,685 ఎకరాల ల్లో పత్తి సాగు చేస్తున్నారు, ఈ వర్షా బావ పరిస్థితులు వల్ల ఖాతా పూత దెబ్బతిన్నది. ఎకరానికి 15 క్వింటాలు రావలసిన పత్తి 6-7 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ.7,710 గా నిర్ణయించింది. కానీ నేటికీ కాటాను కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) కొనుగోలు కేంద్రాలు తెరవలేదు. పత్తి దిగుమతి సుంకాన్ని 11 శాతం కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయడం వలన ప్రైవేటు వ్యాపారస్తులకు రూ.6,000 ల నుండి రూ6,800 ధరకు అమ్ముతున్నారు. క్వింటాల్ పత్తికి రూ.475 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. జిన్నింగ్ చేసి అధిక ధరలకు తిరిగి సిసిఐ కి అమ్ముతూ లాభాలు గడిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారుల లాభాల ను అరికట్టడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. సీసీఐ కొనుగోలు చేసిన పత్తిని జిమ్మింగ్ మిల్లులకు రైతులేనే రవాణా చేయించడం పట్టి తెచ్చిన బస్తాలకు కనీసం డబ్బులు ఇవ్వడం లేదు. శాంపిల్స్ పేరున పెద్ద ఎత్తున దోపిడీ జరగడంతో పాటు మార్కెట్లో నిర్ణయించిన ధర తరువాత కాంటా వేసేటప్పుడు మళ్లీ ధరను తగ్గిస్తున్నారు. ఏ రోజు డబ్బులు ఆరోజు చెల్లింపుకు అడిగిన రైతులకు అదనంగా కమిషన్ తీసుకు ఒటున్నారు. మార్కెట్ కమిటీలు కొనుగోలు దారులు అర్థిదారులు ఏకమై మోసం చేస్తున్నారు. కనీసం మద్దతు ధర రాక అప్పుల భారం పెరగడంతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి అన్నారు.



# మద్యానికి బానిసై యువకుని ఆత్మహత్య



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి):** మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డ ఉదంతం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నెన్నెల మండల కేంద్రానికి చెందిన షేక్ యాకుబ్ (25) మద్యానికి బానిసై మామిడి తోటలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. యాకుబ్ గత కొంత కాలంగా మద్యానికి బానిసై రోజు మద్యం తాగుతు ఉండే వాడు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రవర్తన మార్చుకోవాలని ఎంత చెప్పిన వినలేదు. రోజు మద్యం సేవించి రావడం వల్ల గతకొన్ని రోజుల నుండి భార్య భర్తల మధ్య తరుచుగా గొడవలు జరిగేవి. బుధవారం ఉద యం 9 గంటల ప్రాంతంలో మద్యం సేవించి ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయాడని, ఎంత చూసిన ఇంటికి రాకపోయేసరికి ఇరుగు పొరుగు అయిన షేక్ మోహిద్, జంశెట్టి ముఖేష్, మంజిలి మహేష్ ఊరు చుట్టు పక్కల వెతకగా ఊరు శివారులో ఉన్నా పుప్పిరెడ్డి రాజిరెడ్డి మామిడి తోట లో నైలన్ తాడుతో మామిడి చెట్టుకు ఊరివేసుకొని చనిపోయి ఉన్నాడు. మృతుని తండ్రి మహెబూబ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ వివరించారు. మృతునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.

# అజిత్ సీడ్స్ పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

### రైతులకు అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధులు

**నిర్మల్ రూరల్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలోని కుస్లి గ్రామంలో 1199 పత్తి రకం సీడ్స్ కంపెనీ ఆర్ యం వేణు యాదవ్ , ఎస్ ఓ భూషణ్ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు నర్సాపూర్ మండలంలోని కుస్లి గ్రామంలో నారాయణ రైతు చేన్లో 1199 పత్తి రకంను అవగాహన సదస్సు నిర్వహించారు.అజిత్ సీడ్స్ ఆర్ ఎం వేణు యాదవ్ మాట్లాడుతూ అజిత్ సీడ్స్ కంపెనీ వారి పత్తి రకం ఏసిహెచ్ 119 పత్తిరకం ఏపుగా పెరిగి అన్ని రకాల వాతావరణం పరిస్థితిలను చీడ పురుగులను సమర్థంగా తట్టుకొని ఒక్క మొక్కకు సుమారు 60 నుండి 80 పత్తి కాయలు ఉన్నాయని రైతులు ఇలాంటి అధిక దిగుబడి వచ్చే వేరేటిని రైతులు ఎంచుకోవాలని సూచించారు.అదేవిధంగా దాదాపు ఎకరానికి 15 నుండి 18 కుంటలు దిగుబడి వస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో సమీకృత డీలర్ దత్తాత్రి పటేల్ , గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



# కాకతీయుల కళా వైభవంకు నిలువెత్తు నిదర్శనం రామప్ప



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 22(జనంసాక్షి).** వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షంచడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు, పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ నక్కలగుట్ట లోని హరిత కాకతీయ హెూటల్ కు విచ్చేసినారు. ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టి మధుసూదన్ పుష్ప గుచ్ఛముతో ఆహ్వానం పలికారు. అనంతరం ములుగు జిల్లాలోని వెంకటపురం లోని పాలంపేట గ్రామము లోని రామప్ప దేవాలయాన్ని ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు, పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు సందర్శించారు. ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు. చైర్మన్ ఇరువురు మాట్లాడుతూ చారిత్రక, సంస్కృతి సంప్రదాయాలు అలనాటి వైభవాన్ని కళాత్మక శిల్పాలతో కళ్లకు కట్టినట్లు నిర్మించారని అన్నారు. ఈ అద్భుత కట్టడానికి యునెస్కో గౌరవం దక్కిందని ఈ సందర్భంగా తెలిపారు. రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, సాంకేతిక పరిజ్ఞానం ఇతిహాసాలు చరిత్ర ఇలా ఎన్నో అంశాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు. జీవకళ ఉట్టిపడే ఇక్కడి శిల్పకళాకృతుల సౌందర్యానికి మంత్రముగ్ధులు కావాల్సిందే అని కితాబు నిచ్చారు. రాతి స్తంభాలకు సన్నని ధారం, వెంట్రుక పట్టే రంధ్రాలు ఉండటం విశేషమని అన్నారు. ఆలయం అంతా చీకటిగా ఉన్నా గర్భగుడిలోని రామశింగేశ్వరుడి (శివలింగం) వద్ద వెలుతురు ఉంటుందని గైడ్ వివరించారని చెప్పారు. రామప్ప చెరువులో బోటులో విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డిఈ లు సదానందం, భాస్కర్, ఏఎస్ కళ్యాణ్ శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**సిఐటియు మండల కార్యదర్శి**

**దుండి వీరన్న**



**మరిపెడ అక్టోబర్ 22(జనం సాక్షి)** ఉద్యోగ కార్మిక పోరాటా లా రధసారధి సిఐటియు 4వ మహాసభలు మొట్టమొదటిసారిగా మరిపెడ బంగ్లాలో జరుగుతున్న సందర్భంగా ఈరోజు జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు తథానంతరం కొండ ఉప్పులయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి దుండి వీరన్న మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిన సిఐటియు నాటినుండి నేటి వరకు కార్మిక వర్గ హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి రైతాంగ వ్యవసాయ కార్మికుల దళిత గిరిజనలు గుత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎన్నుదన్నుగా ఉండి వారి పోరాటాలకు సంఘీభావంగా సిఐటియు నిలబడిందని వారన్నారు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్లను తెచ్చింది ఇవి కార్మికులను బానిసలుగా మరియు కార్మికుల కష్టాన్ని అప్పనంగా పెట్టుబడిదారులకు దోచిపెట్టడం అని వారు అన్నారు అంతే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కారు చావుగా కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతూ ఇన్సూరెన్స్ టెలికాం బ్యాంకింగ్ లాంటి రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానిస్తుందని తక్షణమే ప్రైవేట్ పరాన్ని మానుకొని ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని వారు అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలనే అవలంబిస్తూ పనిగంటలు పెంచింది 73 షెడ్యూల్ పరిశ్రమలలో కనీస వేతన జీవోలను సవరించడం లేదు గ్రామపంచాయతీ మున్సిపల్ అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి వివోలతో పాటు అనేక రకాల పార్ట్ టైం గౌరవేతన ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదు హమాలి ట్రాన్స్పోర్ట్ రంగాల్లో ఉన్నటువంటి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు బిల్డింగ్ రంగ కార్మికుల వ్ హెల్ఫేర్ బోర్డ్ లోని నిధులను పక్కదారి పట్టిస్తూ బిల్డింగ్ కార్మికులకు అన్యాయం చేస్తుందని వీటన్నిటి పైన నిరంతరం పోరాటం చేస్తూ కార్మిక కర్షకుల పట్ల అండదండగా ఉన్నటువంటి సిఐటియు జిల్లా మహాసభలు నవంబర్ 5 6 తారీకులలో మన మరిపెడ బంగ్లాలో జరుగుతున్నాయి ఈ మాసవులకు ఐదు మూడు వందల మంది డెలిగేషన్ హాజరై మరో మూడు సంవత్సరాల పోరాట ప్రణాళికను ఈ మాసభలో నిర్దేశిస్తారని వారన్నారు ఈ కార్యక్రమంలో దూడపాక రాములు జనకసైదులు కామెడీ వెంకన్న భానోత్ వాసు కొండ ఎంకన్న పుష్పాక్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి



**పాలకుర్తి, అక్టోబర్ 22(జనంసాక్షి)** మోటార్ సైకిల్ డీకొట్టడంతో ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని గూ డూరులో బుధవారం జరిగింది. ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఈరెల్లి ఎల్లమ్మ (60) అనే వృద్ధురాలు నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసేందుకు గ్రామంలో రోడ్డు దాటుతు ండగా, పాలకుర్తి నుంచి స్టేషన్ ఘన్పూర్ వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ప్రమాదావశాత్తు ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెం దింది. మృతురాలి మేనల్లుడు చెరిపల్లి సురేష్ బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కురవిలో డీసీసీబీ బ్యాంకు బ్రాంచ్ మంజూరు

**కురవి, అక్టోబర్ 22(జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కురవి మండల ప్రజల దీర్ఘకాల కోరిక నెరవేరింది. కురవి మండల కేంద్రంలో డీసీసీబీ బ్యాంకు బ్రాంచ్ మంజూరైనట్లు అధికారికంగా ప్రకటించడంతో గ్రామీణ ప్రాంత ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా డీసీసీబీ బ్యాంకు సీఈఓ వజీర్ సుల్తాన్ కి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి డి. వై. గిరి మాట్లాడుతూ మండల ప్రజల సౌకర్యార్థం తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయమని, రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారవేత్తలు, ఉద్యోగులు అందరికీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తట్టుపల్లి గ్రామ నాయకులు కోటోజు బ్రహ్మం, గట్ల జగన్, అంతటి యాలాద్రి, దొంతు రాజేశ్వర్, బుక్కరాజు శేఖర్ తదితరులు పాల్గొని డీసీసీబీ బ్యాంక్ సీఈఓ సుల్తాన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా కురవి మండల కేంద్రంలో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మొగుళ్ళపల్లిలోని వివిధ పాఠశాలలను తనిఖీ చేసిన తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ (జడ్జి) చిలుకమారి పంచాక్షరి




**చిట్యాల, అక్టోబర్ 22(జనం సాక్షి):** మొగుళ్ళపల్లి మండలంలోని ఎం. జె. పి స్కూల్, కస్తూర్బా స్కూల్, గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన విలేజ్ లీగల్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ను తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ (జడ్జి) చిలుకమారి పంచాక్షరీ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలల ప్రిన్సిపాల్స్ తో కలిసి వంటగదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం పంచాక్షరి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,నాణ్యతమైన భోజనం ,చదువు బోధించాలని, స్కూల్ ప్రిన్సిపాల్ లకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు ఏ లక్ష్యం కోసం చూస్తున్నారో ఆ లక్ష్యం అందే వరకు ఉన్నతమైన చదువులు చదివి మీ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఎల్.వి మంగళపల్లి శ్రీనివాస్, ఎస్ ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంది



**నల్లబెల్లి, అక్టోబర్ 22 (జనంసాక్షి):** ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని నాన్ ఫామ్ డిపిఎం దాసు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు కమిటీలకు నిర్వహణ మార్గదర్శకాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాసు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాకు రూ. 2389, దొడ్డు రకం వరి ధాన్యానికి క్వింటాకు రూ.2369 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి రైతు తెచ్చే దాన్యంలో తాలు, చెత్త, మట్టి లేకుండా తీసుకురావాలన్నారు. అలాగే తేమశాతం 17 లోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులను కల్పిస్తామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రాలలో మహిళలు మాత్రమే కొనుగోళ్ళను చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య కోశాధికారి మౌనిక, జిల్లా సమైక్య అధ్యక్షురాలు రజిత, సీసీలు యాకూబ్, సాంబయ్య, వెంకట్, కవిత, సుజాత, ఏపీఎంలు కందిక సుధాకర్, ఈద రమేష్ పాల్గొన్నారు.

# పోలీస్ అమరులు ప్రజల గుండెల్లో ఉంటారు

## సీఐ- జానకి రామ్ రెడ్డి

**పాలకుర్తి, అక్టోబర్ 22 (జనంసాక్షి)** శాంతి భద్రతలపరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని. పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి అన్నారు. బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా లోని పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ చౌరస్తా నుండి పొట్టి శ్రీరాములు చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభా వులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరి స్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో పనిచేయాల్సి వుంటుందని అన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి. దేవరుప్పుల. కొడకండ్ల మండలాల ఎస్సైలు పవన్ కుమార్. లింగారెడ్డి. యాకూబ్ హుస్సేన్. సృజన్ కుమార్. రాజు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ రూరల్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు.విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో,అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలని తెలిపారు.నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి,కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు,ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## ఆర్కేపీ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 22(జనంసాక్షి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా బుదవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై జి.రాజశేఖర్ విద్యార్థినీ, విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి పట్టణంలోని తవక్కల్ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి, రిసెప్షన్, స్టేషన్ రైటర్, వి హెచ్ ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్ లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్, ఆయుధాలు భద్రపరచు రూమ్, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని, మోటర్ వాహనాల చట్టాల వివిధ రకాల బందోబస్తు గురించి, విద్యార్థినీ విద్యార్థులకు ఎస్సై అవగాహన కల్పించారు. డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్, ఆయుధాల పనితీరు పై అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో సాధించాల్సిన అంశాల గురించి, చదువు ప్రాముఖ్యత గురించి ఎస్సై తెలియజేశారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

**గణపురం, అక్టోబర్ 22(జనంసాక్షి):** గణపురం మండల కేంద్రంలోని చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన తేలు రామచందర్ అరుణ దంపతుల కుమారుడైన మల్లికార్జున్ శ్రీలక్ష్మి దంపతుల కుమారుడు మన్విక్ తేజ్ జన్మదినం సందర్భంగా బుధవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



# ములుగు నియోజకవర్గంలో డాక్టర్లకు రక్షణ కరువు

- అనువైన స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని కోరిన డాక్టర్ మాలోత్ రవీందర్ పై కాంగ్రెస్ గుండాలు దాడి
- జవాబుదారితనంగా ఉండాల్సిన అధికార పార్టీ నాయకులే గుండాలుగా ప్రవర్తిస్తే ఎట్లా
- కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మాలోత్ రవీందర్ పై చేసిన దాడిని త్రీవ్రంగా ఖండిస్తున్నాం
- బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 22(జనంసాక్షి):** కొత్తగూడ గంగారం మండలాలకు కలిపి ప్రభుత్వ ఆస్పత్రి నిర్మించాలని ములుగు జెడ్పి చైర్ పర్సన్ టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ములుగు జిల్లాకు వచ్చిన సందర్భంలో కొత్తగూడకు ఆస్పత్రి కావాలని కోరగా వెంటనే 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేసి ఆస్పత్రికి సరిపడ స్థలం కేటాయించాలనీ జిల్లా కలెక్టర్ కోరిన వెనువెంటనే కొత్తగూడ మండలంలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని అధికారులు తెలుపగా అక్కడ ఉన్న అధికారులు స్థలాన్ని గుర్తించి, ఆ స్థలం మూడెకరాలుగా నిర్ధారించి ఆ స్థలాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి రెవెన్యూ అధికారులు అప్పజెప్పినారు. తదన అనంతరం రాజకీయ సమీకరణలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆస్పత్రిని ప్రారంభించకపోగా, 22 నెలల నుంచి ఆస్పత్రిని ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుండగా సోయి తెచ్చుకొని అంగడి దగ్గర ఉన్న 30 గుంటల్లో ఆస్పత్రిని కట్టాలని నిర్ణయం తీసుకోవడంతో గతంలో ఇక్కడ పనిచేసిన డాక్టర్ మాలత్ రవీందర్ మహబూబాబాద్ లోని ప్రభుత్వ ఆస్పత్రులు ఆర్ఎంఓ గా విధులు నిర్వహిస్తున్నారు, కొత్తగూడ మండలంలోని గత ప్రభుత్వంలో ఆస్పత్రికి కేటాయించిన స్థలం కాకుండా మరొకచోట ఆస్పత్రి స్థలం కేటాయించారని తెలియడంతో కొత్తగూడకు వచ్చి అక్కడ ఉన్న రెవెన్యూ అధికారులను ప్రశ్నించగా కాంగ్రెస్ గుండాలు వచ్చి డాక్టర్ నీకు ఇక్కడ ఏం పని అని దుర్భాషలాడుతూ, కాళ్లతో తన్నుతూ, అతనిపై దాడి చేశారు. అను వైన స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని కోరిన డాక్టర్ మాలోత్ రవీందర్ పై కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.



జవాబుదారితనంగా ఉండాల్సిన అధికార పార్టీ నాయకులే గుండాలు గా ప్రవర్తిస్తే ఎట్లా అని ప్రజాస్వామ్యం ఉన్నట్లా లేనట్లా అని ప్రభుత్వం పై మం డిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ మండలంలో గతంలో పనిచేసిన డాక్ట ర్ పై దాడి జరగడం దురదృష్టకరమైన విషయమని బడే నాగజ్యోతి అన్నారు.

# స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ

### జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి

**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 22, (జనంసాక్షి):** జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, బౌద్ధ, పార్సి, సిక్కు, జైన) యువకులకు తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం కొరకు ప్రభుత్వ, ప్రసిద్ధ ప్రైవేట్ సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రొఫెషనల్, ఐ.టి. రంగాలలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధమైన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ద్వారా ఉచిత శిక్షణ అందించబడుతుందని, ఇందు కొరకు ఆయా సంస్థల నుండి ప్రతిపాదనలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనల ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవలసి ఉంటుందని తెలిపారు. సంస్థ రిజిస్ట్రేషన్ / ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ వివరాలు, చిరునామా, సంప్రదింపు నెంబర్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధ సర్టిఫికెట్ (తప్పనిసరి), గత 3 ఆర్థిక సంవత్సరాల ఆదాయ పన్ను రిటర్న్స్, ఆడిట్ నివేదికలు, గత 3 సంవత్సరాలలో అందించిన నైపుణ్య శిక్షణ ప్రదర్శన, కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు / సంబంధిత ప్రభుత్వ (రాష్ట్ర/ కేంద్ర) సంస్థల ద్వారా జారీ చేయబడిన వర్క్ ఆర్డర్లు, తృతీయ పక్ష అంచనా నివేదిక – సంస్థ అందించిన శిక్షణ నాణ్యత పై ధ్రువీకరణ, సంస్థ అందించిన శిక్షణల విజయ గాథలు – ఫోటోలు, గత సంవత్సరంలో ఉపాధి కల్పించిన రికార్డులు/ బ్యాంకు స్టేట్మెంట్లు (తప్పనిసరి), జిల్లాలో ఉన్న శిక్షణ కేంద్రాల వివరాలు, పనిచేస్తున్న సిబ్బంది అర్హతల జాబితా వివరాలతో శిక్షణ సంస్థలు తమ ప్రతిపాదనలను జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్ – 5 లోని జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ శాఖ కార్యాలయంలో నవంబర్ 6వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు.



## నర్సరీలలో ఉన్న ప్రతి మొక్కను చిన్న పిల్లలాగా చూసుకోవాలి

- ఫీల్డ్ అసిస్టెంట్ల కు సూచనలు చేసిన ములుగు అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్



**ములుగు/వెంకటాపూర్,అక్టోబర్ 22 (జనంసాక్షి):** ప్రతి నర్సరీలో మొక్కలను కంటికి రెప్పలా చిన్న పిల్లలాగా చూసుకోవాలని ములుగు అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్ అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో నర్సరీలలో మొక్కలను పరిశీలించారు.ప్రతి గ్రామంలో పెద్ద మొక్కలు ఎన్ని ఉన్నాయి చిన్న మొక్కలు ఎన్ని ఉన్నాయి. హెూమ్ సీడ్ ఎన్ని ఇచ్చారు,ఎవెన్యూ ప్లాంటేషన్కు ఎన్ని మొక్కలు పెట్టారు.వాటిపైన పంచాయతీ కార్యదర్శులను,ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్ మాట్లాడుతూ వెంకటాపూర్,ఎల్లారెడ్డిపల్లి,నల్లగుంట, లక్ష్మీదేవిపేట, నరసింగాపూర్, లక్ష్మీపురం ,బూరుగుపేట,అడవిరంగాపూర్ ,మల్లయ్య పల్లి,చక్రవర్తిపల్లి గ్రామాలలో ప్రతి నర్సరీని పరిశీలించానని తెలిపారు.ఈ నర్సరీలలో మొక్కలను షిఫ్టింగ్,గ్రేడింగ్ తో పాటు వచ్చే సంవత్సరంలో ఏమైనా మొక్కలు పనిచేస్తాయి లేవా అని పరిశీలించాలని అన్నారు.మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి కూలీలందరికీ ఈకేవైసీ చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు.వారి వెంట ఏపీవో మాలో రాజు,ఈసీ జనగం సురేష్,టిఏ సురేష్, ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు నాగరాజు,రమేష్, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## మామునూర్ నాలుగో బెటాలియన్‌లో ఓపెన్ హౌస్

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం నగరంలోని మామునూర్ నాలుగో బెటాలియన్ ఆవరణలో కమాండెంట్ డి శివ ప్రసాద్ రెడ్డి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఆవరణలో ఉన్న ప్రభుత్వ పాఠశాల, కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లోని మొత్తం 170 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పోలీస్ సిబ్బంది వివిధ రకాల ఆయుధాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ డి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తులో ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, రాష్ట్ర పోలీస్ వ్యవస్థలలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ కృష్ణ ప్రసాద్, పి శ్రీనివాసరావు, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విజయ్, కార్తీక్, రవి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, కృష్ణ, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్, బెటాలియన్ ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 22, (జనంసాక్షి)** : 2024- 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024- 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్ల నిర్వాహకుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసుకుని 2025- 26 సంవత్సరం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొరకు బ్యాంక్ గ్యారంటీలు, ఒప్పందాలు సమర్పించాలని తెలిపారు. లక్ష్యాలు పూర్తి చేయని డిఫాల్టర్ రైస్ మిల్లులకు ధాన్యం



కేటాయించడం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా కార్యాలయాలపై దాడులు అమానుషం..

**బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.. టియుడబ్ల్యూజే (ఐజేయు)మండల కమిటీ అధ్యక్షులు గుర్రపు యకాంబ్రం.**



**గూడూరు,అక్టోబర్22(జనంసాక్షి):** నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ అధ్యక్షులు గుర్రపు యకాంబ్రం ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా, ప్రజాస్వామ్యంలో నాలుగోస్తంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్దతి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే,వాటికి ఖండనలు ఇవ్వటం,వివరణలు ఇవ్వటం చేయాలి కానీ,బెదిరింపులకు పాల్పడటం,భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని,తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చర్యలు చట్టపరమైన చర్యలు చేపట్టాలని అయన డిమాండ్ చేశారు.



## మొక్కలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట అక్టోబర్ 22 ( జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మొక్క లు కొనుగోలు కేంద్రం స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి . బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2400 రైతులు అందరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ . మార్కెట్డియం వరంగల్ స్థానిక నర్సంపేట ఏ డి ఏ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య. శ్రీనివాస్. ఏ సి ఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి . ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ . డైరెక్టర్లు పిఎసిఎస్ సీఈవో తడక రాజు .రైతులు మరియు ప్రజా ప్రతినిధులు దాడువాయిలు హమాలీలు కూలీలు అధిక సంఖ్యలు పాల్గొన్నారు

## ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**ఆత్మకూరు, అక్టోబర్ 22 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలం కేంద్రంలోని నీరుకుళ్ళ, పెంచికలపేట, పెద్దాపూర్, ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా వైద్యాధికారి అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రికార్డ్స్ లను పరిశీలించారు. పిల్లలకు యూపిపి సెషన్ డ్యూస్ లేకుండా వాక్సినేషన్ ఇవ్వాలని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వాలని ఏఎన్ఎం లకు సూచించారు. సమయపాలన విధిగా పాటించాలని తెలిపినారు.కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాజమ్మ, హేమలత ,సజిన ,లక్ష్మి, ఆశలు పాల్గొన్నారు.

## కొమురం భీం, ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలు

● **సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య, ప్రధానోపాధ్యాయులు ఈసం సురేందర్ రావు**



**గూడూరు,అక్టోబర్22(జనంసాక్షి):** జల్ జంగల్ జమీన్ నినాదంతో నిజాం సర్కార్ ను గడగడలడించిన వీరుడు కొమురం భీం అని పార్నంది రామయ్య, ప్రధానోపాధ్యాయులు ఈసం సురేందర్ రావు అన్నారు. బుధవారం గూడూరు మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో కొమరం భీం,ఎస్ఆర్ శంకరన్ జయంతిలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం సురేందర్ రావు అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొమరం భీమ్ గోండు బొబ్బిలి ఆదివాసి సమాజానికి హక్కులను సాధించిన మహావీరుడని,జల్ జంగల్ జమీన్ నినాదంతో నిజాం సర్కార్ ను గడగడలాడించిన వీరుడు కొమురం భీం అని అన్నారు. ఎస్ఆర్ శంకరన్ గిరిజన సమాజానికి పాఠశాలలను గురుకులాలను స్థాపించారని,సాంఘిక సంక్షేమ శాఖలో గురుకులాలు తెప్పించి,వెనుకబడిన తరగతుల వారందరికీ విద్యనందించిన మహనీయుడు ఎస్ఆర్ శంకరన్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా కార్యదర్శి మోకాల వెంకన్న, మండల కార్యదర్శి చుంచ బాలయ్య,కల్తి పాపయ్య, మల్లయ్య,బాల్య,యశోద, స్వరూప, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి.. ప్రజాస్వామ్యంపై దాడి

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ వలి**



**ఆత్మకూరు, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** నవతెలంగాణ నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. పత్రికా వర్గాలపై దాడులు అసహనానికి నిదర్శనం! అని మండిపడ్డారు. పత్రికా రంగంపై దాడి జరిగితే అది ప్రజాస్వామ్యం దాడి జరిగినట్లేనని తెలిపారు. ఏ రాజకీయ పార్టీ అయినా,ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్తంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్దతి కాదని,సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు.భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చర్యలు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## భీమదేవరపల్లిలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


**గ్రామీణ ప్రజలకు ఆరోగ్య అవగాహన అవసరం: డాక్టర్ కిషన్ రావు..**



**భీమదేవరపల్లి, అక్టోబర్ 22(జనం సాక్షి) :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వైద్య సేవలు అందించడం రెడ్‌క్రాస్ ప్రధాన లక్ష్యమని డాక్టర్ కిషన్ రావు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆదేశాల మేరకు ఈ శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ కిష్ కిషన్ రావు ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్య పరీక్షలు నిర్లక్ష్యం చేయకూడదు. సాధారణ రోగాలూ పెద్దవిగా మారే అవకాశం ఉంటుంది. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం రెడ్ క్రాస్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని అందుకే ఇలాంటి శిబిరాల ద్వారా ముందస్తు నిర్ధారణతో ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను పొందారు. సేవల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్సై రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య,కొత్త కొండ దేవస్థానం చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ,కొలుగూరి రాజు,ఆదరి రవి, హుస్నాబాద్ నియోజకవర్గం అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ పోగుల శ్రీకాంత్,మాచర్ల సదానందం,డబ్బా శంకర్,మార్పటి శ్రీనివాస్ రెడ్డి, మారుపాటి రాజేందర్ రెడ్డి,గంగిరెడ్డి మొగిలి, సాగంటి వెంకటేష్, మాచర్ల కుమారస్వామి, రామారావు,బోల్లేనిపల్లి కుమారస్వామి,చెవుల శీను,లింగం కృష్ణ, ఎలుకపల్లి సిరియాల పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో 15 లీటర్ల గుడుంబా పట్టివేత

**మహాదేవపూర్, అక్టోబర్ 22 (జనం సాక్షి) :** ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో 15 లీటర్ల గుడుంబా పట్టివేత. ఎస్సై వివరాల మేరకు మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కొక్కు అశోక్ వద్ద నుండి 15 లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనపరచుకొని అతనిపై కేసు నమోదుచేసిదర్యాప్తు చేసినట్లు ఎస్సై కే.పవన్ కుమార్ తెలిపారు.



# మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్...**

**భీమదేవరపల్లి, అక్టోబర్ 22 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా కరీంబాద్ ఉర్స్ వద్ద మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం అని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన సోమవారం రాత్రి ఉర్స్ ప్రాంతంలోని మసీదు సమీపంలో దుండగులు జ్యోతిబాపూలే విగ్రహాన్ని కూల్చివేశారు.ఇది సామాజిక సమైక్యతను భంగం కలిగించే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సావిత్రిబాయి పూలేకు అండగా నిలిచి చదువుల విప్లవానికి నాంది పలికిన మహాత్మ జ్యోతిరావు పూలే సేవలను గుర్తుచేసిన ప్రకాష్,ఆ కాలంలో వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య అందించిన జ్యోతిబాపూలే సమాజానికి మార్గదర్శకుడు అని అన్నారు. విగ్రహ ధ్వంసానికి కారణమైన దుండగులను గుర్తించి పిడియాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలంటూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ తరఫున ఆయన డిమాండ్ చేశారు.



# వైన్ షాపుల దరఖాస్తులకు నేడు చివరి తేదీ

నర్సంపేట అక్టోబర్ 22 (జనం సాక్షి) : వైన్ షాప్ ల దరఖాస్తులకు నేడు చివరి తేదీ అని నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2025 – 27 సంవత్సరాలకు గాను వైన్ షాపుల నిర్వహణ కొరకు దరఖాస్తుల స్వీకరణ గడువు నేటితో (23 మార్చి 2025) ముగియనుందన్నారు .ఇప్పటివరకు నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల 22 షాపులకు మొత్తం 711 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు . ఆయన తెలిపారు ఆసక్తి గలవారు నేటి (23 మార్చి 2025)సాయంత్రం ఐదు గంటల లోపు డి పి ఈ ఒ కార్యాలయం, తారా గార్డెన్ దగ్గర, నిట్ రోడ్, హనుమకొండ నందు దరఖాస్తులు సమర్పించ గలరని పేర్కొన్నారు





## ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు

కడెం, అక్టోబర్22(జనం సాక్షి) : ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి, అమరుడైన గిరిజనుల ఆరాధ్యదైవం కొమరం భీమ్ జయంతి సందర్భంగా కడెం మండల కేంద్రంలో బుధవారం రోజున కొమురం భీమ్ విగ్రహానికి ఏఎంసైఈ చైర్మన్ పడిగెల భూషణం జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి లు ఆదివాసీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భీమ్ ఆశయాలని స్ఫూర్తి గా తీసుకొని గిరిజన అభ్యున్నతి కోసం హక్కుల కోసం యువత ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ నాయకులు కొమురం జగదీశ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చాలి



నెరడిగొండ అక్టోబర్22(జనంసాక్షి) : కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలలో ఏ ఒక్కటి సరిగా అమలు జరగడం లేదని లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు.బుధవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ ఒంటరి మహిళా పింఛన్, వికలాంగులకు పెంపన్న అందడం లేదన్నారు. ప్రజలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలు తెలంగాణాలో రాజ్యమేలుతున్నాయన్నారు. ప్రజాపాలన అనేది కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వరకే నని,కొట్లాడి సాధించిన తెలంగాణాలో ప్రజల కన్నీరు తప్ప మరేమి మిగులలేదు. ఒక వైపు నిరుద్యోగుల కన్నీరు మరో వైపు వితంతు, వికలాంగుల కన్నీరు మిగలిందని అన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా మేలుకొని 6 గ్యారంటీలను పక్కడబందిగా అమలు పరచాలన్నారు.లేదంటే రాబోయే సమయంలో ప్రజలు నాయకులకు తగిన బుద్ది చెబుతారని అన్నారు.

# మీడియాపై బెదిరింపులు సరి కావు

- తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్



నెక్కొండ (జనంసాక్షి) : ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంబంగా ఉన్న మీడియా కార్యాలయాలపై దాడి చేయడం సిగ్గుమాలిన చర్యలేనని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్ ప్రకటనలో తెలిపారు. మంగళవారం నమస్తే తెలంగాణ వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడిని ఖండించారు. ఏరాజకీయ పార్టీ గాని, ప్రజాప్రతినిధి దాని ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంబంగా ఉన్న మీడియా వ్యవస్థపై బెదిరింపులకు దిగుతూ, కార్యాలయాలపై దాడులు నిర్వహించడం సబబు కాదన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలపై కథనాలు రాసే స్వేచ్ఛ పత్రికలకు రాజ్యాంగం హక్కును కల్పించిందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి తగిన ఆధారాలతో తగిన ఖండనలు ఇవ్వటం సరైన పద్ధతని, బెదిరింపులకు, భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటన స్వేచ్ఛపై దాడి సరికాదని, తక్షణమే పత్రిక కార్యాలయంపై దాడికి దిగినవారిని అరెస్టుచేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అలాగే దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భావ ప్రకటన స్వేచ్ఛపై దాడులు సరైనవి కావు

- బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి
- పత్రికా కార్యాలయల పై దాడులు అనైతిక చర్య
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ములుగు జిల్లా కమిటీ ఉప అధ్యక్షులు గంపల శివకుమార్



ఏటూరునాగారం, అక్టోబర్ 22(జనంసాక్షి) : మడికొండ లోని నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ములుగు జిల్లా కమిటీ ఉప అధ్యక్షులు గంపల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియా, పత్రిక విలేకరులపై బెదిరింపులకు దిగటం సరియైనది కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి తప్ప, బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగడం అప్రజాస్వామికమన్నారు. పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని వెంటనే అరెస్టు చేసి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని జర్నలిస్టు నాయకులు డిమాండ్ చేశారు.

# విద్యార్థుల సమస్యలను పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ బొజ్జ హేమంత్ ఆగ్రహం



ఆత్మకూరు, అక్టోబర్ 22 (జనం సాక్షి): ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్పెక్ట్రా హైస్కూల్‌లో సోమవారం ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ బొజ్జ హేమంత్ పాల్గొని విద్యార్థులకు సభ్యత్వాలను అందించారు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఎనిమిది వేల కోట్ల పైగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, మిస్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హేమంత్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర నాయకులు పెదకాసు కుమారస్వామి**

**మండల చైర్మన్ చీర బిక్షపతి,కన్వీనర్ కట్ల విష్ణు**

గూడూరు,అక్టోబర్22(జనంసాక్షి): అనగారిన వర్గాలకు విద్యను అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చి వేయడం దుర్మార్గమైన చర్య అని బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర నాయకులు పెదకాసు కుమారస్వామి,గూడూరు మండల బీసీ జేఏసీ చైర్మన్ చీర బిక్షపతి,మండల కన్వీనర్ కట్ల విష్ణు అన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా కరీమాబాద్ ఉర్సు కేంద్రంలో బీసీ వ్యతిరేకులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ,దోషులను వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.భారతదేశ సంఘ సంస్కరణ కర్త అనగారిన వర్గాలకు విద్యను అంకురార్పణ చేసిన పుణ్యమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చడం బీసీ సమాజాన్ని కించపరచడం దుర్మార్గమైన చర్య అని,ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోని, దుండుగులను కఠినంగా శిక్షించాలని,కూల్చిన ప్రదేశంలోనే ప్రభుత్వమే కొత్త విగ్రహ నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ములుగు/వెంకటాపూర్,అక్టోబర్22(జనం సాక్షి): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోని పిఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను పిఏసిఎస్ సీఈవో శంకర్ మరియు రైతులు అమాలీలు కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ వర్షాకాలం పంట ను ప్రభుత్వం ప్రకటించిన ధరలకు తీసుకోవడం జరిగిందని అదే విధం గా సన్న వడ్ల కు 500 బోనస్ ను కూడా ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.రైతులందరూ దళారులకు వేయకుండా సూసైట్లో వేసి లాభం పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలుదాసరి శ్రీకాంత్,రమేష్,కోటి,లింగయ్య,రైతులు బండి నరసయ్య,వేముల శ్రీనివాసు,పులి మధుసూదన్ రెడ్డి, పోరిక హర్జీనాయక్, హమాలీలు ఒంటేరు రామయ్య, రజనీకాంత్, పోలుదాసరి శ్రీను,బల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**తొరూర్ తహసిల్దార్ గడీల శ్రీనివాస్**



తొర్రూరు, అక్టోబర్ 22 (జనం సాక్షి) : తొర్రూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గడీల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిపిఓలకు, కార్యాలయ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ ఈ సమావేశాన్ని ఉద్దేశించి తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు జిపిఓ లు, కార్యాలయ సిబ్బంది వారితో మర్యాదగా మాట్లాడుతూ వారి సమస్యలని త్వరితగతిన పరిష్కరించాలి. భూ సమస్యలు, పిర్యాదులు , సర్టిఫికెట్లు , ఇతర విషయాల్లో కూడా త్వరితగతిన విచారణ చేసి పని పూర్తయ్యే విధంగా బాధ్యత వహించాలని కోరడం జరిగింది. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొనడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ గిరిధవార్ , సీనియర్ అసిస్టెంట్ , ఏఎస్ఓ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.